# డాక్టర్స్ ఛీర్స్

హాస్య కథానికలు




డా॥ దవ్వులూరి శ్రీకృష్ణ మోహనరావు

డా॥ మన్నవ సత్యనారాయణ ఎం.ఏ.పిహెచ్.డి
ఆచార్యులు, తెలుగు ప్రాచ్య విభాగము,
నాగార్జున యూనివర్‌సిటి



# డాక్టర్స్ ఛీర్స్

## హాస్య కథానికలు

డా॥ దివ్యూరి శ్రీకృష్ణమోహనరావు

# డాక్టర్స్ ఛీర్స్
DOCTORS CHEERS

డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు
DR. DAVULURI SRI KRISHNA MOHANA RAO

ప్రథమ ముద్రణ : 2013
ప్రతులు : 500
ధర : రూ. 60

కవర్ డిజైన్ : సింధుజ దవులూరి (10 Years)

డి.టి.పి : జె. క్రాంతికుమార్, అభి.కాం,
ఫిలింనగర్, హైదరాబాద్.
ఫోన్ : 9849762401 / 040-66772414

ముద్రణ : కర్షక్ ఆర్టు ప్రింటర్స్, విద్యానగర్, హైద్రాబాద్

సోల్ డిస్ట్రిబ్యూటర్ : విశాలాంధ్ర బుక్‌హౌస్, హైద్రాబాద్

ప్రతులకు : విశాలాంధ్ర అన్ని శాఖల్లోను

Internet : www.kinige.com

హక్కులు : డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు
1-98/6/ఎ/66, అరుణోదయ కాలనీ
మాదాపూర్, హైదరాబాద్ - 500 081.
ఫోన్సు : 040 - 40206844
9949959484

# అంకితం

నా యిష్ట దైవం శ్రీనివాసుని చరణ కమలాలకు.

- డా॥ దవ్వూరి శ్రీకృష్ణమోహనరావు

## కృష్ణమోహన్ కథా స్రవంతి పత్రికా సమీక్షలు

# రస గుళికలు

చిక్కని తూర్పుగోదావరి మాండలికాలు పండిస్తూ డా. దవులూరి శ్రీ కృష్ణమోహనరావు కలం నుంచి జాలువారిన కథలన్నింటిలోనూ సామాజిక అధ్యయనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మొత్తం కథలన్నీ కోనసీమ అందాలకు అద్దంపట్టి ఆహ్లాదం పండిస్తాయి. ముఖ్యంగా 'లేడీగాడు', 'కన్నెరికం' కథల్లోని పాత్రలు మన మధ్యలోనే ఉన్నట్లుంటాయి. గోదావరి జిల్లాల మంచి, మర్యాద, అవసరమైతే చావుదెబ్బ తీయగల నైపుణ్యాన్ని ఎత్తి చూపే 'సంక్రాంతి అల్లుడు', 'డిప్టీ తాసిల్దారుగారు'ల్లోని పాత్రలు కళ్లకు కడతాయి. మతం మాటున ఎదిగిన మనుషులను చెప్పే కథ 'మరియదాస్ స్వస్థత సభలు', ఆశ పరిధి దాటితే మిగిలేది ఏమిటో చెప్పే 'రెడ్‌లైట్-డెడ్‌లైఫ్', స్వార్థంతో ఎదుటివారిని వినియోగించుకొని తామూ సర్వం కోల్పోయిన 'ముగ్గురు మటాషీలు' అన్నిచోట్లా తారసపడతారు. వివిధ సామాజిక వర్గాల వ్యక్తిత్వ విశ్లేషణను 'పెట్టుబడి'లో చక్కగా చెప్పారు. 'హారతి' అగ్రహారం వ్యవహారాలకు నిలువుటద్దంగా నిలుస్తుంది. చాలా కథలు సెహభాష్ అనిపించినా కొన్నింటిలో 'రసజ్ఞత' ఎక్కువైందనిపిస్తుంది.

- పట్నాయుని వెంకటేశ్వరరావు

సాక్షి ఫన్‌డే

# బోలెడు జీవితం

ఇందులో 40 కథలున్నాయి. దేనికదే ప్రత్యేకమైనది. ఆయా కథలు చదువుతుంటే పాత్రల్లోని వ్యక్తుల్ని ప్రత్యక్షంగా కలిసిన అనుభూతి కలుగుతుంది. సంభాషణలో స్థానికత, పాత్రల స్వభావంలో సహజత్వం, ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాతో అనుబంధం ఉన్నవారిని బాగా ఆకట్టుకుంటాయి. కథ

ప్రారంభమయ్యాక రకరకాల పాత్రలు ప్రవేశిస్తాయి. ముగింపు ఊహించని రీతిగా ఉంటుంది. ఇంటి పేరుతో పాత్రల్ని పరిచయం చేయటం విశేషం. కన్నెరికం చేయటానికి తహతహలాడే సత్తిబాబు, సినిమా తీయాలని ఆశపడే పాపారావు, దూడల అమ్మిరాజుగారమ్మాయి. నున్న వీరమ్మ గారు తదితరుల జీవితాలు అనుకోని విధంగా మలుపులు తిరుగుతాయి. స్వయంగా వైద్యుడైన రచయిత తన వృత్తిలో ఎదురైన సాధక బాధకాలనూ కొన్ని కథల్లో వివరించారు. గోల్ల వైద్య శిబిరాలు, స్వస్థత సభలు, బాల మహర్షి పేరిట మోసాలు.. చెబుతూ పోతే కథల్లో ఎన్నో చేదు వాస్తవాల్ని చక్కెర పూసిన మాత్రల రూపంలో మనముందుంచారు రచయిత. పైకి హాస్య రచనలా కనిపించినా జీవన సత్యాలను ఆవిష్కరించే ప్రయత్నం చేశారు.

- ఈనాడు ఆదివారం

# కృష్ణమోహనీయం

కథాస్రవంతి రెండో భాగాన్ని ఏభై కథలతో మన ముందుకు తెచ్చారు డాక్టర్ కృష్ణమోహనరావు. ఇవి పైకి హాస్యకథల్లా కనిపించినా.. అక్కడక్కడా శృంగారం గిలిగింతలు పెడుతుంది. వైద్యుడిగా వృత్తిపరంగా తన అనుభవంలో కొచ్చిన విషయాల్ని కథలుగా మలిచారని అర్థమవుతుంది. ఈ కథల్లో స్వామీజీల రహస్య భాగోతాలు (అమ్మనికరం.. అబ్బ! రివర్సయింది, కుర్రకారు సరదాలు, మోటు సరసాలు (అసలుకే ఎసరొచ్చింది, కట్‌కట్, ఇది కథ కాదు, కౌంటర్ ర్యాగింగ్), వయసు మీదపడ్డా చీకటి వ్యవహారాలు నడిపే పెద్ద మనుషుల జీవితాలు (దవులూరోరి తోట-దయ్యాలకోట) మనకి కనిపిస్తాయి.

- ఈనాడు ఆదివారం

***"Krishna Mohan Katha Sravanthi" is available as E-book on website www.kinige.com for sale or hire.***

# ఖుషీ కథానికలు

హాస్య రసంతో అక్కడక్కడ రసజ్ఞత జోడించి తూర్పు గోదావరి నుడికారంతో కథైనా, కథానికైనా పండించటం డాక్టర్ శ్రీకృష్ణమోహన్‌రావు గారి శైలిలోని ప్రత్యేకత, సామాజికవర్గాల వ్యక్తిత్వ విశ్లేషణలైనా, అధ్యయనమైనా ఆ శైలి మారదు. అది పాఠకలోకం కరువైన యీ రోజుల్లో కూడ ఆహ్లాదంగా చదువుకోవటానికుత్సాహం యిస్తున్న కారణంగా అనతి కాలంలో ప్రజాదరణ పొందాయి. ఆయన హాస్యం బఫూనరీ స్థాయికి దిగజారదు. శృంగారం శృతిమించదు. ఆయనిప్పటివరకు 173 కథలు రాసేరు. వైద్య రంగంలో ఆయన విశేషానుభవం ఆ రంగంలో సాధికారంగా రాయటానికుపయోగపడింది.

ఈ సంపుటిలోని 50 కథానికలు వైద్య రంగ నేపధ్యంలో రాసినవైనా వస్తు వైవిధ్యం వలన చదివే కొలదీ కుతూహలం పెరుగుతుంది. ఇందులో ఆలోచింపచేసే సూపర్ స్పెషలిస్టు డైరీ, ఫెవిక్విక్ లాంటి అనేక కథలున్నాయి. వైపరీత్యాలకు దారి తీసే ఆధునికత మీద మంచి సెటైర్ హైబ్రీడ్స్. ముళ్ళపూడి వారి స్మృత్యర్థం రాసిన బుడుగు కొసమెరుపు.

డాక్టర్ కృష్ణమోహన్ రావు గారి కథా సాహిత్యంపై పి.హెచ్.డి. కోసం విజయవంతంగా సమర్పించిన పరిశోధనా పత్రం క్లుప్తంగా అనుబంధంగా చేర్చారు. ఈ ప్రయోగం సాహిత్యాభిమానులకు, కథా ప్రియులకు ఆమోదయోగ్యం కాగలదు.

తెలుగు కథలు చదవండి - మాతృభాషను బ్రతికించుకోండి.

*- జి.వి. అమరేశ్వరరావు*

*చిత్రకారుడు, రచయిత*

*పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం*

*హైద్రాబాద్.*

# కథాక్రమం

కథానిక

| | | |
|---|---|---|
| 1. | ఛీర్స్ | 1 |
| 2. | సహకారం | 3 |
| 3. | ఎంగిలి | 5 |
| 4. | చెవిలోపువ్వు | 7 |
| 5. | చేయకపోతే, పోలా!! | 10 |
| 6. | దిమ్మ తిరిగింది | 12 |
| 7. | నెత్తి మీది గుడ్డ | 14 |
| 8. | నోటి దురద | 16 |
| 9. | వానకారు కోయిల | 19 |
| 10. | లేబర్‌రూమ్ | 21 |
| 11. | రాజకీయ అరంగేట్రం | 22 |
| 12. | లవ్‌బర్డ్స్ హెవెన్ | 25 |
| 13. | మందమతి | 27 |
| 14. | డాక్టరు గారి కళాపోషణ | 29 |
| 15. | అది చాల సహజం | 31 |
| 16. | డాక్టరు గారూ, లేడి డాక్టరు | 33 |
| 17. | స్వయంవరం | 35 |
| 18. | పొటన్సీ | 37 |
| 19. | సంతాన సాఫల్యం | 39 |
| 20. | థాంక్‌గాడ్ బతికిపోయాం | 41 |
| 21. | నివురు కింద నిప్పు | 42 |

| | | |
|---|---|---|
| 22. | మంచం గోడెక్కేసింది | 45 |
| 23. | యమా సర్జన్ | 47 |
| 24. | విత్తు ఏదైతేనేం | 49 |
| 25. | కల – నిజం | 51 |
| 26. | డూప్ | 53 |
| 27. | స్టేటస్ | 55 |
| 28. | నిద్రమాత్ర | 57 |
| 29. | పోలిక | 59 |
| 30. | ఉగ్ర నరసింహం | 61 |
| 31. | కంచుగంట మూగబోయింది | 63 |
| 32. | అద్దంలో అందం | 65 |
| 33. | ఫెవిక్విక్ | 67 |
| 34. | ట్రాన్స్‌ప్లాంటేషన్ | 70 |
| 35. | తాచెడ్డ కోతి | 72 |
| 36. | అప్పిచ్చువాడు వైద్యుడు | 75 |
| 37. | అపనమ్మకం | 78 |
| 38. | బుడగ తుస్సుమంది | 80 |
| 39. | వంశీకరణం | 82 |
| 40. | వికారానికి వైద్యం | 84 |
| 41. | బ్రహ్మచారి పండుకోతి | 86 |
| 42. | లైఫ్‌లైన్ | 88 |
| 43. | హైబ్రీడ్సు | 90 |
| 44. | రోగే మందేసుకోనక్కర్లేదు | 92 |
| 45. | అమ్మ మాటే వేదం | 94 |
| 46. | శవ రాజకీయం | 96 |

47. కార్పోరేట్ మాయాజాలం 99
48. సూపర్ స్పెషలిస్టు డైరీ 101
49. లౌక్యం 104
50. బుడుగు 106

# 1. ఛీర్స్

డా. విశ్వనాథానికి హైద్రాబాద్‌లో ఆ శనివారం పని పడితే చిన్ననాటి స్నేహితుడు గవర్నమెంటు సర్వీసులో ఉన్న మందేశ్వరరావింటికి గౌతమి ఎక్సుప్రెస్‌లో దిగి వచ్చాడు.

డా. విశ్వనాథం కాలకృత్యాలు తీర్చుకొని బయటకెళ్ళినోడు రాత్రి పదకొండు గంటలకు తిరిగి స్నేహితుడింటికి వచ్చాడు. అప్పటికే మందేశ్వరరావు నిద్రలో ఉన్నాడు.

మర్నాడుదయం బ్రేక్‌ఫాస్టు తర్వాత, స్నేహితులిద్దరూ తమ చిన్ననాటి ముచ్చట్లు జీవితంలోని కష్టసుఖాల గురించి సావకాశంగా మాట్లాడుకొన్నారు, ముందు డ్రాయింగ్‌రూమ్‌లో కూర్చొని.

పది కావొస్తుంది. వాతావరణం ఆహ్లాదంగా ఉంది. బయట వానజల్లు కురుస్తోంది.

ఇప్పుడే వస్తానంటూ లోపలికెళ్ళిన మందేశ్వరరావు అడుగున కొద్దిగా ఉన్న ఫారిన్ లిక్కర్, మంచి బ్రాండ్ సీసా, షోడా, వేయించిన జీడిపప్పులతో తిరిగి వచ్చాడు.

"ఇదేంటి, మధ్యాహ్నం యీ హడావుడి" అన్నాడు విశ్వనాథం.

"రాత్రివేళ నీవు గౌతమీకెళ్ళిపోతావుగా"

"అయితే మాత్రం, యిప్పుడేంటి యిది" అభ్యంతరం చెప్పేడు డాక్టరు.

"కోరి వచ్చిన స్త్రీని, కోరి యిచ్చిన మందుని కాదనకూడదంట"

"కొత్త సామెతలు కూడ కనిపెట్టు" అంటూ నవ్వేడు విశ్వనాథం.

"అబ్బే యిందులో ఎంతో లేదు. చెరో పెగ్గు" అంటూ మందేశ్వరరావు సీసా వంచి చెరో గ్లాసులో మందు పోసి షోడా కలిపాడు సీసా ఖాళీ అయిపోయింది.

మరీ బెట్టు చేస్తే బాగోదని విశ్వనాథం ఒక గ్లాసు తీసికొన్నాడు. గ్లాసులు టకటకలాడిస్తూ ఛీర్స్ చెప్పుకున్నారు. గ్లాసులు ఖాళీ అయిపోయాయి. కబుర్లు ఖాళీ కాలేదు.

పదకొండయ్యింది. మందేశ్వరరావు బెడ్‌రూమ్‌లోకెళ్ళాడు. ఏ బాత్‌రూమ్ కోసమో వెళ్ళుంటాడనుకొన్నాడు విశ్వనాథం.

తిరిగొచ్చిన మందేశ్వరరావు మాట్లాడుతుంటే పెగ్గుకే యింత ఎఫెక్టు వచ్చేసిందా. పాపం కొత్తేమో అనుకొన్నాడు విశ్వనాథం.

పన్నిండింటికి మళ్ళీ బెడ్‌రూమ్‌లోకెళ్ళి వచ్చాడు మందేశ్వరరావు. ఈసారి నడకలో తేడా కన్పడ్డది, కొంత తడబడుతున్నాడు.

"అదేంటి, నీవు మందెక్కువగా తీసుకొంటున్నట్లుంది. అలవాటైపోయిందా" అన్నాడు ఆత్రంగా విశ్వనాథం.

"అబ్బే ఏం లేదు, ఒక పెగ్గే, అంతకు మించి లేదు".

"ఎలా అలవాటయ్యింది"

"అంతా మీ డాక్టర్ల మహిమే. మా ఫేమిలీ డాక్టరు మీకు వారమంతా పని ఆదివారం సెలవు కదా, ఆ రోజు ఒక పెగ్గు విస్కీ తీసికొంటే గుండెకు మంచిది, అన్నాడు".

"పెగ్గు రోజుకా, లేక గంట గంటకీనా"

"ఆ విషయం ఆయన చెప్పాలేదు, నేనడగాలేదు. అయినా చెప్పిందాన్ని రెట్టించి అడిగితే మీ డాక్టర్లు విసుక్కుంటారుగా. అర్థమైన విధంగా ఆచరించేయటమే".

## 2. సహకారం

సైకియాట్రిస్టు డా. బుచ్చిబాబు విశాలమైన తీర్చిదిద్దినట్లున్న తన సౌండ్‌ప్రూఫ్ కంసల్టింగ్ రూమ్‌లో కూర్చొని మానసిక రోగుల్ని వరుసగా చూసుకొంటున్నాడు.

వంశ పారంపర్యంగా వచ్చిన ఆయన వంకీల జుత్తు యీ మెంటల్ కేసుల్తో ఊడిపోయి గోదావరి యిసక తిప్పలా తయారయ్యింది.

పిప్పళ్ళ బస్తాలా ఆరడుగుల పొడవుతో బలంగా ఉన్న ఒకడ్ని తోసుకుంటూ నలుగురు లోపలికొచ్చారు. వాళ్ళలో ఒకడు గదికి గెడ పెట్టేసేడు.

"అదేంటి" అంటూ కంగారుగా లేవబోయాడు డాక్టరుగారు.

"ఏం లేదండి. గెడెట్టేయకపోతే దొబ్బుకుపోతాడండి" అన్నాడు వాళ్ళలో ఒకడు ఆ పిప్పళ్ళ బస్తాగాడ్ని చూపెడుతూ.

"నా పేరు బాబూరావండి. మాదంబాజీపేటండి. ఈ చంటోడు, అదే లేండి అందరూ అలాగే పిలుస్తాం, అసలు పేరు పిచ్చేశ్వరరావండి. ఈ మధ్య మెంటలెక్కిపోయాడండి" అన్నాడు వాళ్ళలో పెద్దోడొకడు.

"పుట్టినప్పుడే మెంటలెక్కిపోతాడని తెలుసా, ఏకంగా ఆ పేరు పెట్టేసారు" కులాసాగా నవ్వేడు బుచ్చిబాబు.

"లేదండి. ఆడు మా మేనల్లుడు, మా నాన్న పేరు పిచ్చయ్య. అందుకా పేరు పెట్టారండి".

"అసలు విషయానికిరా" అన్నాడు డాక్టరుగారు హుషారుగా.

"ఏంటోనండి బాబూ, అసలర్థం కాదు. పతీదానికి తనన్నట్లే చేయాలని మొండి పట్టు పడతాడు. అన్నీ చేయటం కుదురుతాదా? చెబితే వినిపించుకోడు. తను చెప్పినట్లు చేయాపోతే తిరగబడి కొట్టేస్తాడు. ఇల్లంతా పీకి పందిరేస్తాడు".

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1308**

* * *

**Read other books of Dr. D. Srikrishna Mohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Davuluri+Srikrishna+Mohana+Rao&id=435**